MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

సోమవారం 15-9-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఒక్క గంటలో
# ఆగమాగం


- ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో వర్షానికి నీట మునిగిన రోడ్లు
- హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి భారీ వర్షం
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో అత్యధికంగా 12.8 సెంటీమీటర్లు
- ప్రధాన రోడ్లన్నీ జలమయం.. నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు
- నగరమంతా ట్రాఫిక్ జామ్.. వరద నీటిలో ముగ్గురు గల్లంతు



2లో



## చినుకు పడితే
# పాఠశాల చిత్తడే...




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** చినుకుపడితే పాఠశాల చిత్తడిగా మారి చెరువును తలపించేలా మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యారుల అవస్థలు.పాఠశాల మొత్తం చిత్తడిగా మారిన ఉన్నత అధికారులు దృష్టి సాధించడం లేదని గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..పాఠశాల మొత్తం గడ్డి,పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి

2లో

- అలా చూస్తూ పట్టించుకోని అధికారులు...!
- పాఠశాల మొత్తం ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు
- దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం
- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు
- సమస్యలతో సతమతం అవుతున్న విద్యార్థులు

## ఖమ్మం మున్నేరు బ్రిడ్జి పై ట్రాఫిక్ నరకయాతన

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న పట్టించుకోని పరిస్థితి

కేబుల్ బ్రిడ్జి పూర్తి కావాలంటే మరో సంవత్సరం పట్టే అవకాశం

2లో

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పార్టీ మార్పులపై బి జె పి నేతల తీవ్ర ప్రశ్నలు

కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజల సమక్షంలో సవాల్



# ఒక్క గంటలో ఆగమాగం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ఆదివారం రాత్రి అతలాకుతలం చేసింది. దాదాపు గంటపాటు వాన దంచికొట్టడంతో ప్రధాన రహదారులన్నీ నదుల్లా మారాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు నగరం మొత్తం ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరద నీటిలో పడి ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. ఆదివారం సాయంత్రం వరకు వాతావరణం సాధారణంగానే ఉన్నా.. రాత్రి ఎనిమిది గంటల తర్వాత మొదలైన వాన గంటపాటు కుండపోతగా కురిసింది. రాత్రి పది గంటల వరకు అత్యధికంగా నగర శివారులోని అబ్దుల్లాపూర్ మెట్ తట్టి అన్నారం, ముషీరాబాద్ బౌద్ధనగర్‌లలో 12 సెంటిమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి ద్విచక్ర వాహనదారులు ఫ్లైఓవర్ల కింద తలదాచుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో కార్లు, ఆటోలు, బైక్‌లు నీటిలో కొట్టుకుపోయాయి.

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్,పంజాగుట్ట, అమీర్ పేట, ముషీరాబాద్, తార్నాక, లక్డీకాపూల్, కాచిగూడ, ఎల్‌బీనగర్ తదితర ప్రాంతాల్లో కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ నిలిచిపోయింది. హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రధాన రహదారులపై నిలిచిన వర్షపు నీరు నాలాల్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. కాగా, ఆదివారం రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం సిద్దిపేట జిల్లా నారాయణరావుపేటలో 24.3 సెంటీమీటర్లు నమోదైంది.



అఫ్జల్‌సాగర్ నాలాలో మామా అల్లుళ్లు గల్లంతు భారీ వర్షానికి అఫ్జల్‌సాగర్ నాలా పొంగి ప్రవహించింది. ఈ నాలాలో మాన్గార్ బస్తీకి చెందిన అర్జున్ (26), రాము (25) అనే యువకులు కొట్టుకుపోయారు. వీరిద్దరూ మామా అల్లుళ్లుగా తెలిసింది. వీరికోసం రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా గాలిస్తున్నారు. అర్జున్, రాము ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఆ ఇల్లు అఫ్జల్‌సాగర్ నాలా ప్రక్కనే ఉండటంతో ఇంట్లోకి వర్షపు నీరు చేరింది. ఇంట్లోని సామాన్లు బయటకు తెచ్చే క్రమంలో రాము అదుపు తప్పి నాలాలో పడ్డాడు. అతడిని కాపాడే క్రమంలో అర్జున్ కూడా నాలాలో పడిపోయి వరద ఉధృతికి కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడికి చేరుకుని పరిస్థితిని ఆరా తీశారు. ముషీరాబాద్ డివిజన్ బాపూజీనగర్‌లో నాలాలో దినేశ్ (సన్నీ) అనే యువకుడు గల్లంతయ్యాడు. ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసే వినోబా నగర్‌కు చెందిన దినేశ్ (24) విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వచ్చే క్రమంలో నాలాలో వరద ఉధృతి అధికంగా ఉండడంతో తన వాహనాన్ని ఆపి అక్కడ ఉన్న గోడ పక్కన నిలుచున్నాడు. ఇదే సమయంలో గోడ కూలడంతో దినేశ్ బైక్‌తోపాటు నాలాలో పడి కొట్టుకుపోయాడు. దినేశ్‌కు భార్య రాజశ్రీ, మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. దినేశ్ కోసం ముషీరాబాద్ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలిస్తున్నారు.

# ఖమ్మం మున్నేరు బ్రిడ్జి పై ట్రాఫిక్ నరకయాతన

(మొదటి పేజీ తరువాయి)




ఖమ్మం (క్రైమ్ మిర్రర్): ఖమ్మం నగరాల్లోకి హైదరాబాద్ వరంగల్ నల్గొండ కోదాడ మహబూబాబాద్ జిల్లాల నుంచి నిత్యం ఆర్టీసీ బస్సులు లారీలు ప్రైవేట్ వాహనాలు కార్లు ఖమ్మం నగరంలో అడుగు పెట్టాలంటే మున్నేరు బ్రిడ్జి కరుణగిరి నుంచి రాపర్తి నగర్ కు రెండు వరుసలా బ్రిడ్జి మాత్రమే అందుబాటులో ఉంది. దింతో ఖమ్మం నగరం నుంచి బయటకు వెళ్లాలన్న ఖమ్మం నగరంలోకి ప్రవేశించాలన్న బ్రిడ్జిపై తీవ్రంగా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. కేబుల్ బ్రిడ్జి పూర్తికాలంటే మరో సంవత్సరం పైగా పట్టే అవకాశం ఉంది. దీంతో వాహనదారులు ఆర్టీసీ బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలఒడ్డు కరుణగిరి వైపు మరో రెండు మూడు వరసల బ్రిడ్జి నిర్మిస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న పట్టించుకోవడంలేదని వాహనదారులు ప్రయాణికులు జిల్లా వాసులు ఆరోపిస్తున్నారు.



# చినుకు పడితే పాఠశాల చిత్తడే ...

దోమల బెడదతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు..చిత్తడి చిత్తడి గ ఉండటంతో ఈగలు,గడ్డి వల్ల క్రిమికీటకాలు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు.వర్షం పడితే నీరు బయటికి వెళ్ళడానికి కాలువ లేక నీరు అలాగే ఆగిపోయి ఇబ్బందులు.ఉన్నత అధికారులు ఒక్కరోజు అటువైపు చూసిన నాధుడే కరువయ్యారు.. సీజనల్ వ్యాధులు ప్రబలించకుండా,,అధికారులు పట్టించుకొని పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు,గ్రామస్థులు కోరుతున్నారు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పార్టీ మార్పులపై బి జి పి నేతల తీవ్ర ప్రశ్నలు

**కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజల సమక్షంలో సవాల్**



**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు.మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్, డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ మరియు బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎమెల్యే ధైర్యం లేకుండా ప్రజలకు నిజస్ఫురణ ఇవ్వకుండా పార్టీలు మారుతున్నారు. స్థానిక అభివృద్ధి పనులపై చిత్తశుద్ధి లేకుండా, వ్యక్తిగత ఆస్తులను కాపాడుకోవడం మాత్రమే లక్ష్యం అవుతోంది అని వారు ప్రశ్నించారు. కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి సమాధానంగా, ప్రజల సమక్షంలో ఎవరు ఎంత అభివృద్ధి చేశారు, గెలుపు ఎందుకు సాధించబడిందో చర్చకు సిద్ధంగా ఉన్నాంఅని పేర్కొన్నారు.బీజేపీ నాయకుల ప్రకారం, ప్రజలను మోసం చేసే వేషాలు ఇకనైనా ఆపండి. ప్రజల కోసం నిజంగా పనిచేయండి. ప్రజల సమక్షంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తేల్చుకుందాం అని హెచ్చరించారు. ఈసమావేశంలో రావుల భాస్కర్, అడికే మహేందర్, నవారు మురళీధర్ రెడ్డి, సంతోష్ గౌడ్, తలారి చిన్నా, మధుసూదన్ రెడ్డి, బబ్లూ, ఎన్ను శంకర్ రెడ్డి, సి హెచ్. ప్రభుదాస్, రఘునాథ్, ఎండీ షకీల్, రామ రావు, శేఖర్, యాదగిరి, బాబు రావు, మధుసూదన్ రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ క్రీడాకారులకు సన్మానం

**భువనగిరి, సెప్టెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ భువనగిరి వారి ఆధ్వర్యంలో బోనగిరి పట్టణంలోని సీనియర్ క్రీడాకారులు గోనూరు శ్రీనివాస్, గజ్జి ఐలయ్య లకు సన్మాన కార్యక్రమం గోనూరు శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సివిల్ సర్వీస్ పోటీలలో పాల్గొని డిస్కస్ త్రో లో బంగారు పతకం సాధించడం జరిగింది. గజ్జి ఐలయ్య మోడల్ స్కూల్ లోతుకుంట వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు అతను వలిగొండ మండలం ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకున్న సందర్భంగా ఇద్దరినీ శాంతి స్పోర్ట్స్ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ క్రీడాకారులు బోదాసు పాండురంగం, ఎండి యూసుఫ్, అంబోజు అనిల్ కుమార్ ,మామిళ్ళ కుమార్, మాటూరి వినోద్, మాదాసు వినోద్, జెగిని నవీన్ పాల్గొనడం జరిగింది.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమం

**మొగుదాల యాదయ్య గౌడ్ కుటుంబానికి సహాయం**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మొగుదాల యాదయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి తమవంతు సహాయంగా క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులను వారి కుటుంబసభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా మరణించిన విషాద సంఘటన అందరినీ కలచివేసింది కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యాదయ్య గౌడ్ మరణం చాలా బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా మా ఆశ్రమం ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా ఐలపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డు యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా సిలివేరు శేఖర్,నూతన అధ్యక్షులుగా ఐలాపురం నరేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఇబ్రహీంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మద్ది మధు, కార్యనిర్వహణ అధ్యక్షులుగా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా గూడ సాయికిరణ్, కోశాధికారులుగా సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను,బెల్లం నవీన్,బొడ్డుపల్లి ఉపేందర్,గూడ శ్రీకాంత్,గణేష్, వరప్రసాద్,గౌరవ సలహాదారులుగా బెల్లం క్రాంతి కుమార్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఆవుల మహేష్, ఏరుకొండ వెంకన్న, సిలివేరు వెంకన్న,సాయినోజు శివ యదాసు నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా నూతన అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ యువశక్తి యువజన సంఘం అభివృద్ధికి కోసం ప్రతి సభ్యులందరి సహకారంతో ముందుకు వెళుతూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘానికి మరింత పేరు వచ్చేలా కృషి చేస్తానని, సంఘంలో నూతనంగా సభ్యత్వం పొందాలనుకునే వారు పొందవచ్చని, ఇకనుండి ప్రతి కార్యక్రమాన్ని పదో వార్డు, మున్సిపాలిటీ ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిలు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కళాశాలల బంద్ కు ఎస్ఎఫ్ఐ మద్దతు

**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్**



**పరిగి (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ప్రవేట్ ఇంజనీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ వృత్తి విద్య కాలేజీల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు పదివేల కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం విడుదల చేసే వరకు నిరావేదికగా బంద్ పాటిస్తామని ఉన్నత విద్య సంస్థల ఫెడరేషన్ పిలుపునిచ్చిందని ఈ బంద్ కు ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. అనిల్ అన్నారు. ఆదివారం పరిగి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వృత్తి విద్య కాలేజీలకు ప్రభుత్వం నుండి రావలసిన పదివేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వృత్తి విద్య కళాశాలల ఫెడరేషన్ డిమాండ్ ను ప్రభుత్వం అంగీకరించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. కాలేజీ యజమాన్యాలు నిరవధిక బంద్ పిలుపునివ్వడంతో వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రభుత్వం సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు కాకుండా చూడాలన్నారు, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి వెళుతుందన్నారు, ప్రభుత్వం వెంటనే రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి పేద విద్యార్థులకు చూడాలన్నారు. ఫీజులను ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్రలు మానుకోవాలి అని తెలిపారు .



## సేవా పక్షం మండల స్థాయి కార్యశాల

**భాజపా మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 14, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ పక్షం మండల స్థాయి కార్యశాల కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాటిపాముల శివకృష్ణ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీవరకు సేవాపక్షం కార్యక్రమాలను మండల వ్యాప్తంగా చేపట్టాలని, 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం గ్రామ గ్రామాన నిర్వహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉడుగు యాదయ్య గౌడ్, సేవా పక్షం కార్యక్రమ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం యాదవ్, పొట్టబతిని బాలరత్నం, పర్నే శ్రీనివాసరెడ్డి, పులిగిళ్ళ శ్రీనివాసాచారి, దిండు భాస్కర్ గౌడ్, పబ్బతి శేఖర్ గౌడ్, యాస అశోక్ రెడ్డి, అల్మాస్పేట గౌతమ్, తోకల మహేందర్ రెడ్డి, మోరే నాగేష్, బత్తుల మహేష్ , దెండే అడవయ్య, బోరంగడ్డ నరేందర్ రెడ్డి, మెలిగే వెంకటేశం, మందుల బీరప్ప, గుర్రం రవీందర్, కంచర్ల వెంకట్ రెడ్డి, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# నిద్రావస్థలో ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్ శాఖలు

## రోడ్లపైన గుంతలు పడి ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేడు

### సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి . జహంగీర్






**భువనగిరి, సెప్టెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** జిల్లా వ్యాప్తంగా వర్షాలకు పెద్ద ఎత్తున గ్రామాలలో ప్రధాన జాతీయ రహదారులైన రోడ్ల పైన గుంతలు ఏర్పడి ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ఆవేదన వెలిబుచ్చారు. నిద్రావస్థలో ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్ శాఖలు ఉన్నాయని ఆరోపించారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని జి.ఎస్.పి పంక్షన్ హాల్లో సిపిఎం భువనగిరి మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసులు నిర్వహించగా ఈ క్లాసుల బోధించడానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్షాలు కురవడం వల్ల రోడ్లు మొత్తం కూడా గుంతలు ఏర్పడి గుంతలలో నీళ్లు నిలిచి దారి కనబడక అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈ గుంతలను పూడ్చడంలో ఈ రెండు శాఖలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. తట్టెడు మట్టి కూడా గుంతలలో పోసే పరిస్థితి లేదని హైవే రోడ్ల వెంబడి కాజివేలు ఉండడం వల్ల వర్షాలకు రోడ్లపై నీళ్లు పోవడంతో రాకపోకలు ఇబ్బందులు జరుగుచున్నాయని చాలామంది ప్రయాణికులు తెలియక నీళ్లు దాటడం వల్ల ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము హై లెవెల్ బ్రిడ్జిని లను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్న రోడ్ల విషయంలో నోరు మెదపడం లేదని, మరమ్మతులు చేపట్టడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వము తగిన నిధులు కేటాయించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కొనసాగిస్తామని జహంగీర్ హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ అనాజిపురం నుంచి జంపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని, చిన్నేరు వాగు పైన మరియు నాగిరెడ్డిపల్లి నందనం హైవే పైన హై లెవెల్ బ్రిడ్జినిలను నిర్మాణం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లాసుల ప్రారంభానికి ముందు పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ ఆవిష్కరించగా ఈ క్లాసులకు సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ , మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, బొల్లెపల్లి లీలా, సిలివెరు ఎల్లయ్య, పాండాల మైసయ్య,మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్యపురం బాల్ నర్సింహ, కళ్లెం లక్ష్మీనరసయ్య, మండల నాయకులు వడ్డబోయిన వెంకటేష్, జటా అంజిరెడ్డి, అనాజిపురం గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశ్, కడారి కృష్ణ , సభ్యులు యండి జహంగీర్, ముచ్చపతి బాలయ్య, బీసు సతీష్, మైలారం శివ, ఆకుల బిక్షపతి, నారగోని బాలరాజు, నాగుల రాజు, బొల్లెపల్లి ప్రవీణ్,భాను, కళ్యాణి, గీత, మౌనిక, శ్రీలత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి ని కలిసిన కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి, రాష్ట్ర నూతన కోర్టు బిల్డింగ్ కమిటీ మెంబర్ విజయసేనారెడ్డిని ఆదివారం కల్వకుర్తి కోర్టు బార్ సోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు కల్వకుర్తి కోర్టు నూతన భవన నిర్మాణ ఏర్పాటు కోసం వినతి పత్రం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి కోర్టు పరిధిలో ఐదు ఎకరాల పైన స్థలం ఉందని, కావున కల్వకుర్తి కోర్టుకు నూతన భవనం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని జస్టిస్ విజయసేనారెడ్డికి వివరించారు. కోర్టుకు పాత భవనం ఉన్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నూతన భవన నిర్మాణం కోసం తమ వంతుగా కృషి చేయాలని విన్నవించారు. స్పందించిన జస్టిస్ విజయ సేనారెడ్డి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటానని కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. జస్టిస్ విజయ సేన రెడ్డిని కలిసిన వారిలో సీనియర్ న్యాయవాదులు వి. వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, బార్ ప్రధాన కార్యదర్శి ఎస్. మల్లేష్, న్యాయవాది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బాలుర (బి సి) వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ని ప్రభుత్వ బాలుర (బి సి) వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ కమ్మంపాటి ప్రసాద్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డెన్ ప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పించే అనేక సదుపాయాలను వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్ కు బాటలు వేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమమం లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు వసతి గృహంలో మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమమం లో వసతి గృహం వార్డెన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలే జీవితానికి స్ఫూర్తి... దేవరకొండ ఎక్సైజ్ ఎస్ ఐ నర్సింహా



**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 14క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ లో జరుగుతున్న వివిధ పాఠశాల నుండి జాతీయ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు కబడ్డీ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది.ఆదివారం 2వ రోజు సందర్భంగా దేవరకొండ గవర్నమెంట్ స్కూల్ మైదానంలో కోచ్ చరణ్, వెంకటేష్, స్వామి, లింగం వారి సమక్షంలో కబడ్డీ క్రీడాకారులకు మెరుగులు దిద్దుతున్నారు. క్యాంపు కు హాజరైన ఎక్సైజ్ ఎస్ ఐ నర్సింహ క్రీడాకారులు ఆటలు ఆడే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని నిష్ణతులు అవ్వాలని,నైపుణ్యం కాదు ఆడే సమయంలో ప్రమాదాలు జరగకుండ సేఫ్టీ పరికరాలు వాడాలని కోరుకుంటూ క్రీడాకారులకు కిట్స్ కోసం తన వంతు సహాయంగా కొంత నగదు వారి సతీమణి కళ్యాణి, కొడుకు జయాన్స్ , చేతుల మీదుగా కోచ్ చరణ్ కు ఇవ్వడం జరిగింది.కబడ్డీ ఆటగాళ్లకు సేఫ్టీ కిట్స్ తీసుకోవాలని కోచ్ ని కోరడమైనది. ఈ సందర్భంగా కబడ్డీ కోచ్ లు మరియు ఆర్ కె సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ ఎస్ ఐ నర్సింహా కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ క్రీడాకారులకు పండ్లు, వాటర్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను, ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, గుండాల వెంకట్, కిరణ్,వినయ్, కబడ్డీ క్రీడాకారులు, కరాటే విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలోని హాస్టల్ విద్యార్థులకు సమక్షంలో బ్రేడ్ లు, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ గత 45 సంవత్సరములుగా కాంగ్రెస్ పార్టీకి విశిష్ట సేవలు అందించిన తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలలో తనకంటూ చెదరని ముద్ర వేసిన, ప్రజా నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్కా సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్, బుల్లేష్, ఎన్ఎస్యూఐ మండల కోఆర్డీనేటర్ మరికంటి అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులు వీరబొయిన సాయి,గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**చౌటుప్పల్,సెప్టెంబర్14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1979-80 వ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు 45 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. రిక్కల సత్తిరెడ్డి వివాహ వేడుకల మందిరంలో ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం అనంతరం యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. స్వర్గస్తులైన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించారు. అనంతరం నాటి గురువు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు లను పూర్వ విద్యార్థులంతా కలిసి సత్కారించి జ్ఞాపిక అందించారు. సహాపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఏదుల జైపాల్ రెడ్డి, పగిళ్ల భూపాల్, సుర్కంటి సత్తిరెడ్డి, సికిలమెట్ల సురేందర్, ఉడుగు రాములు, కే బిక్షపతి, శ్రీనివాసరెడ్డి, గుండ్ల స్వరూప, గుర్రం స్వరూప, కళ్లెం అనసూయ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల చిత్రపటాల కు పూలమాలవేసి జోహార్లు అర్పించిన చెరుపల్లి సీతారాములు

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభలో వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. భూమి , భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిపిన మహత్తర పోరాటాన్ని మతపరమైన ఘర్షణలు గా బిజేపి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పారు. ఈ పోరాటం లో నాలుగు వేల మంది బలిదానం కాగా, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయగా, మూడు వేల గ్రామాలకు విముక్తి లభించింది అని అన్నారు. నిజాం రజాకారుల అండ దండలతో దొరలు, భూస్వాములు గ్రామాల ప్రజలపై దోపిడీ, దౌర్జన్యాలు చేశారని చెప్పారు. నిజాం నవాబు,పటేల్ సైన్యం వచ్చిన తరువాత లొంగిపోలేదని, కమ్యూనిస్టు నాయకులతో అన్ని వర్గాల




ప్రజలు ఐక్యం గా పోరాడిన ఫలితంగా మెడలు వంచారని,ఈ విషయం బిజేపి నేతలు వక్రీకరించి చరిత్ర మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపియం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ గుండ్రాంపల్లి చుట్టు పక్కల గ్రామలలో కాశీం రజ్వీ, సయ్యద్ మక్బూల్ అరాచకాలను కమ్యూనిస్టు దళాలు దడ పుట్టించాయని చెప్పారు. ఎర్రజెండా ఎప్పుడు ప్రజల కోసం త్యాగాలు చేస్తుందని చెప్పారు. ముందుగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించగా పార్టీ జెండాను సీతారాములు ఆవిష్కరించారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు,మల్లం మహేష్, జిట్ట సరోజ,పెంజర్ల సైదులు, రాచకొండ వెంకటేశ్వర్లు వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు లూర్థు మారయ్య, కుమ్మరి శంకర్,అరూరి శ్రీను,కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, పంది నరేష్, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలకు స్ఫూర్తి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 14:** అనేక ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిగా నిలిచిందని సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఈనెల 11 నుంచి 17వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రైతుసంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, నాయకులు చల్లా నారాయణరెడ్డి, కె.నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ చౌరస్తాలో, బ్రాహ్మణపల్లిలో, కోహెడ సురవరం కాలనీలో ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటమే రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి పేదలకు 10లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని కొనియాడారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా జరిగిన పోరాటానికి కొంతమంది కావాలని మతం రంగు పూస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ వీరచరిత్ర అందకుండా చేసే కుట్రలు



జరుగుతున్నాయన్నారు. బీజేపీ ఉచ్చులో పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీరా నర్సింగ్ నాయక్, ఎస్.జగన్మోహన్‌రెడ్డి, రేఖ అండాలు, బి.ఎల్లేశ, ఎస్కే ముజీబ్, నిరంజన్, ఎ.అంజమ్మ, ఎన్.పద్మ, ఎన్.నరసింహ, ఎస్కే ఫాతిమా, నత్తి సత్తమ్మ, బి.నిర్మల, ఎన్.లక్ష్మమ్మ, బి.అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని సమతా పారామెడికల్ కాలేజీలో ఆదివారం నూతనకల్ లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. నూతనకల్ వాస్తవ్యులు అయిన డాక్టర్ కటకం అనిల్ కుమార్ క్లినికల్ కార్డియోలోజిస్ట్ గుండె ఆరోగ్యానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు సలహాలు ఇచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. కర్నాటి వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్ ఛైర్ పర్సన్ కొండపల్లి లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేటి కాల పరిస్థితులలో చిన్న పెద్ద వయసు తేడాలు లేకుండా అన్ని వయసుల వారికి హార్ట్ ఎటాక్ మొదలగు గుండె ఆనారోగ్య సమస్యలు సర్వసాధారణంగా వస్తున్నాయని, పేదలు ఉచిత గుండె వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకొని ప్రాథమిక దశలో సమస్యను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. మండల క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు ప్రజలనుండి విశేష స్పందన లభించడం సంతోషాన్నిస్తుందని, సుమారు 80 మందికి బ్లడ్ ప్రెషర్, బ్లడ్ షుగర్,ఈసిజీ లతో పాటుగా 2డి ఈకో మొదలగు పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సాదు రామకృష్ణారెడ్డి, కోశాధికారి రవీందర్,ఎల్సీఐఎఫ్ కోఆర్డినేటర్ ఏలేటి నారాయణ రెడ్డి, బోర్డు డైరెక్టర్ షేక్ నాగుల్ మీరా, అడ్మినిస్ట్రేటర్ సాబాది వెంకట్ రెడ్డి, దీకొండ వీరన్న, మధురమ క్లినిక్ సిబ్బంది మరియు మాతా దయాగ్నోస్టిక్స్ పాలీ క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చల్ల నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు హాజరైన ప్రముఖులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** టియుఎఫ్ఐడిసి చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల పార్టీ నాయకులు జిల్లా కమిటీ నాయకులు జిల్లా సీనియర్ నాయకులు భారీగా హాజరై శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సుధన్ రెడ్డి, మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ చైర్మన్ ముంగి జైపాల్ రెడ్డి, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి, మధుయాష్కి గౌడ్, జగదీశ్వర్ గౌడ్, రంగారెడ్డి మాజీ జిల్లా చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, గుడిమల్కపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, స్టేట్ స్పోక్ పర్సన్ సతీష్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి, మీర్పేట్ మాజీ కార్పొరేటర్స్, స్థానిక, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు

**నూతనకల్( క్రైమ్ మిర్రర్) :** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి పాల్గొని భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మాజీమంత్రి దామోదర్ రెడ్డి చేసిన కృషి వెలకట్టలేనిది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా ఆదుకుంటూ పార్టీ ని కార్యకర్తలను ఆదుకున్నారని కొనియాడారు. ఈనాటి కార్యక్రమంల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బురెడ్డి సంజీవరెడ్డి,పగిళ్ల అశోక్ రెడ్డి,సురుకంటి చంద్రారెడ్డి ,బొడ్డుపల్లి అంజయ్య మేడిపల్లి అశోక్,మధు.నకెరకంటి మధు,కందుకూరి శ్రీకాంత్.ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి. నెల్లుట్ల మహేష్.సానబోయిన శంకర్,బండపల్లి చందు,మొగుళ్ళ వెంకన్,శ్రీను, వీరబాబు,లింగా చారి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ

# విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

## రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కె. వెంకట నరసయ్య




సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 14(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేశిడి వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతను గతంలో సర్వేలు గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యక్షుడిగా డి. సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కే. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా కె. రమాదేవి, కోశాధికారిగా వీ. తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎస్ వెంకటాచార్యులు, ఆర్. ఉపేందర్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా కే. రవిచందర్, తీరందాసు శ్యాంసుందర్ ఎన్నికైనట్లు ప్రకటించారు.

# క్రీడలు ఏకాగ్రతను పెంచుతాయి : కేఎల్ఆర్



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) చిన్నారుల శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను కేఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమని ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగు తుందన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. అండర్ 6 అండర్ 18 విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



వైద్య ఖర్చు నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 50 వేల రూపాయల చెక్కును అల్మాస్గూడ కు చెందిన కంది జయలక్ష్మి కి అందజేసిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేఎల్ఆర్

-(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## మద్యం మత్తులో హాస్టల్‌లోకి చొరబడి తలుపులు పగలగొట్టి, అద్దాలను ధ్వంసం చేసి విద్యార్థులపై దాడి

### తీవ్ర ఆందోళనతో భయభ్రాంతులకు గురైన విద్యార్థులు

### కేపీహెచ్‌బీ హాస్టల్‌పై బీఆర్ఎస్ ఆకతాయిల దాడిని ఖండించిన కాంగ్రెస్ యువ నాయకుడు శివ చౌదరి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14 ( క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్ 3లోని ఓ హాస్టల్‌పై శనివారం అర్ధరాత్రి బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగానికి చెందిన ఆకతాయిలు దాడి చేసిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ దాడిని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి ఘాటుగా ఖండించారు. బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అలియాస్ అన్నవరం అండ్ గ్యాంగ్ మద్యం మత్తులో హాస్టల్‌లోకి చొరబడి తలుపులు పగలగొట్టి, అద్దాలను ధ్వంసం చేస్తూ విద్యార్థులపై దాడి చేశారు. ఈ దౌర్జన్యంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

స్థానికుల ద్వారా ఈ సంఘటన ను తెలుసుకున్న శివ చౌదరి ఆదివారం హాస్టల్‌ను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని హాస్టల్లోకి చొరబడి దాడులు చేయడం అనాగరికం అన్నారు. తలుపులు, అద్దాలను ధ్వంసం చేయడం విద్యార్థుల భద్రతకు ముప్పు అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో రాత్రివేళ బయటకు రావడానికి కూడా భయం వేస్తోందని, బైకులపై తిరుగుతూ అమ్మాయిలపై అసభ్యకర ప్రవర్తన చేస్తున్నారని, మద్యం మత్తులో దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆయనకు తెలిపారు.జరిగిన సంఘటనలపై కార్పొరేటర్లపై ఆయన పలు ప్రశ్నలు వేశారు. బాలాజీనగర్, కేపీహెచ్‌బీ కార్పొరేటర్లు ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదు? తమ పరిధిలోనే విద్యార్థులు, యువతులపై దాడులు జరిగినా మౌనంగా ఎందుకు కూర్చున్నారు ? అని శివ చౌదరి ప్రశ్నించారు.

అంతేకాకుండా దాడి విషయాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు శివ చౌదరి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం కృషి చేసే నాయకుడు బండి రమేష్ అని అన్నారు. ఇలాంటి ఆకతాయి దాడులను అసలు ఉపేక్షించరన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఆకతాయిల దౌర్జన్యాన్ని కాంగ్రెస్ ఎప్పటికీ సహించదని, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### దిల్ కుష్ నగర్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14 ( క్రైమ్ మిర్రర్) :** ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించారు. స్థానికులు ప్రస్తావించిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అక్కడికక్కడే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారు. వీధి దీపాలు, రహదారులు వరదనీటి పారుదల కాలువ నిర్మాణం వంటి పనులను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటితోపాటు స్థానికంగా రాత్రిపూట కొంతమంది పోకిరిగాళ్లతో శాంతిభద్రత సమస్య తలెత్తుందన్న విషయమై రమేష్ ఇటు జిహెచ్ఎంసి అధికారులతో అటుపోలీస్ అధికారులతో మాట్లాడారు. వెంటనే ఆయా సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పాదయాత్ర కొనసాగుతుందని సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించే వరకు తను బస్తీల్లో పర్యటిస్తూనే ఉంటానని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్షత్రియ సేవా సంఘం బుద్దాం ఆధ్వర్యంలో వార్షిక సర్వ సభ్య సమావేశం




**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 14:** క్షత్రియ సేవా సంఘం బుద్దాం వార్షిక సర్వసభ్య సమావేశం భద్రాచలం పట్టణం లోని శ్రీ రామ భద్ర నిలయం లో జరిగింది. ఈ సమావేశం క్షత్రియ సేవ సంఘం బుద్ధం అధ్యక్ష కార్యదర్శులు మంతెన సత్యనారాయణ రాజు, కోనాధ రాజు సోమరాజు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి కాశీ విశ్వనాథరాజు ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 19వ సంవత్సరంలో స్థాపింపబడిన క్షత్రియ సేవా సంఘం బుద్ధం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా శ్రీశైలం భద్రాచలం వారణాసి షిర్డీ క్షేత్రంలో అనేక సత్రం నిర్మించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కలియుగ దైవం అయినటువంటి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతిలో కూడా సత్రం దాతల సహకారంతో సత్రం నిర్మించబోతున్నట్లు తెలిపారు. క్షత్రియ సేవా సంఘం బుద్ధం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రం నుంచి అధిక మొత్తంలో క్షత్రియుల హాజరయ్యారు.

# ఎమ్మెల్యే పీఏనంటూ గన్‌మెన్ ఓవరాక్షన్

### యూరియా కేటాయింపులో దుర్వినియోగం%ొ% వెలుగులోకి ఘనకార్యం

### విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 14(క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్యే పీఏగా తనను తాను పరిచయం చేసుకుంటూ గన్‌మెన్ చేసిన ఓవరాక్షన్ మిర్యాలగూడలో సంచలనంగా మారింది. వ్యవసాయాధికారికి ఫోన్ చేసి యూరియా లారీ కేటాయింపును పక్కదారి పట్టించే ప్రయత్నం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే..మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మెన్‌గా పనిచేస్తున్న నాగు నాయక్, ఇటీవల ఒక జిల్లా వ్యవసాయాధికారికి ఫోన్ చేశాడు.ఎమ్మెల్యే బిజీగా ఉన్నారు%ొ% నేను ఆయన పీఏ మాట్లాడుతున్నాను. ఒక లారీ యూరియాను సూచించిన చోటుకు పంపించండి అంటూ ఆదేశాలు జారీ చేశాడు. ఆ మాటలు నమ్మిన అధికారి లారీ యూరియాను తరలించారు.అయితే, రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారి ఆ లారీ కేటాయింపుపై ఆరా తీస్తే అసలు కథ బయటపడింది. గన్‌మెన్ అబద్ధపు పీఏ డ్రామా రచ్చకెక్కింది.ఈ విషయం మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. జిల్లా ఎస్పీ దృష్టికి చేరడంతో గన్‌మెన్ నాగు నాయక్‌ను జిల్లా కేంద్రానికి అటాచ్ చేసి విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

# ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రవెల్లి జగన్ ఎంతో కృషి చేశారు

### తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సైతం అలుపెరుగని పోరాటం చేశారు

### కరోనా కష్టకాలంలో దాతల సహాయంతో ఎంతోమందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు

### ఎరవెల్లి జగన్ ని వరించిన శ్రీ మోక్షగుండం విశ్వశేరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్ 2025




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14 ( క్రైమ్ మిర్రర్) :** జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవం సందర్భంగా, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సేవలు అందిస్తున్న ప్రముఖ జే ఎన్ టి యు హెచ్ విద్యార్థినేత ఎరవెల్లి జగన్ కు ప్రతిష్టాత్మక శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్ -2025 ను ప్రధానం చేశారు. ఆదివారం ఆక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్ లో నిర్వహించిన ఇంజనీరింగ్ డే దినోత్సవ వేడుకల్లో ఎరవెల్లి జగన్ కు - భారతరత్న, మొట్ట మొదటి భారతదేశం ఇంజనీర్ - శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్-2025 ను అందజేశారు. ఈ సందర్భంగా ఆక్ట్ ఫౌండేషన్ ఛైర్మెన్ మూర్తి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ఇంజనీరింగ్ విద్యార్థి నేతగా ఎరవెల్లి జగన్ డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్, స్టూడెంట్ జేపీసీ ను స్థాపించి, డిప్లొమా, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సైతం అలుపెరుగని పోరాటం చేశారని,



కరోనా కష్ట కాలంలో దాతల సహాయంతో ఎంతోమందికి నిత్యావసర సరుకులు అందజేశారని అన్నారు. 2016- 17 సంవత్సరంలో పూణే లో జరిగిన ఇండియన్ స్టూడెంట్ పార్లమెంట్ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ప్రతినిధిగా హాజరై విద్యార్థుల సమస్యల పట్ల జాతీయ స్థాయిలో మాట్లాడినట్టు తెలిపారు. వీరి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డా. బిఆర్ అంబేద్కర్ స్మారక ప్రతిభ పురస్కార్ అవార్డ్ ను అందించిందని, హెచ్ఎంటీవీ సైతం విద్యార్థి నేతగా గుర్తించి ఇచ్చిన అవార్డ్, ట్రూ టీచర్స్ కోయలేషన్ రాష్ట్ర ఉత్తమ విద్యార్థి నాయకునిగా అందించిన అవార్డులను గుర్తు చేశారు. నిరంతరం విద్యార్థి నేతగా కళాశాలల్లో, విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎరవెల్లి జగన్ అవార్డులకే వన్నె తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశం లెఫ్టినెంట్ కల్నల్ డా. కమలాకర్, మిసెస్ ఇండియా డా.శోభా, రామ్ దేవరావ్ హాస్పిటల్స్ సిఈవో డా. యోబు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సమక్షంలో సిపిఐ లో చేరిక

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక కొరటికల్ గ్రామానికి చెందిన దండు యాదయ్య కాంగ్రెస్ పార్టీ నుండి సీపీఐ పార్టీలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సమక్షంలో చేరారు.. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు..సీపీఐ తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని,సిపిఐ ఆధ్వర్యములో చేపట్టే పోరాటాల్లో భాగస్వాములు కావాలి అని కోరారు..జిల్లా కార్యవర్గసభ్యులు గురిజ రామచంద్రం,బోలుగురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు,,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువతి మృతి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తల్లి మందలించిందని యువతి మనస్తాపంతో గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటన మునుగోడు మండలములో చోటుచేసుకుంది..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలములోని చల్మెడ గ్రామానికి చెందిన కొంక భవానీ తండ్రి రాజయ్య వయస్సు 25,పదవతరగతి వరకు చదివి తల్లితండ్రులతో పాటు వ్యవసాయ పనులకు వెళుంది.ఈనెల 8 న తల్లి బావి దగ్గరకి రమ్మని అంటే రానందుకు తల్లి మందలించడంతో యువతి మనస్తాపానికి గురయి గడ్డి మందు తాగి జ్వరంతో బాధపడుతూ ఈనెల 11న నల్లగొండలోని సుదీక్ష హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు.తండ్రి రాజయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవి కుమార్ తెలిపారు..

## సమస్యలపై కాలనీలలో పర్యటించిన నవారు మల్లారెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24, 26వ డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ లేక మురుగు నీరు అంత రోడ్డుపై మారడంతో ఈ డివిజన్లోని కొన్ని కాలనీలలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో వివిధ కాలనీలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను తెలుసుకొని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి వివరించడం జరిగిందని దీనికి కేఎల్ఆర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కార దిశగా పనులు చేపడతామంటూ హామీ ఇవ్వడం జరిగిందని నవారు మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ధర్మపురి నియోజకవర్గ విశ్వకర్మ యువజన సమాఖ్య కన్వీనర్ గా డా. తాడూరి. వంశీ కృష్ణ....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ధర్మపురి నియోజకవర్గ విశ్వకర్మ యువజన సమాఖ్య కన్వీనర్ గా జాతీయ విశ్వకర్మ లీడర్ అవార్డు గ్రహీత మరియు వ్యక్తిత్వ వికాస నిపుణుడు డా. తాడూరి. వంశీ కృష్ణ నునియమిస్తూ జాతీయ విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ ఫౌండర్ మరియు చీఫ్ విశ్వనాతుల పుష్పగిరి తెలియపరచడం జరిగింది.

## చిన్నారి వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేత..!



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.సెప్టెంబర్ 14: న్యూస్:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇస్లాం నగర్ చెందిన ఖదీర్ కుమార్తె చిన్నారి వైద్య చికిత్స కోసం ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో సేకరించిన రూ, 51 వేలు కమాన్పూర్ డాక్టర్ విజయ్ కుమార్ (MBBS) చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఛత్రపతి శివాజీ యువసేన తమవంతుగా ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి అండగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు. ఇలాగే ఇకముందు కూడా మరి ఎంతోమందికి చేయూతనించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. తమ వంతు కూడా ఆర్థిక సేవ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగపెల్లి సతీష్, వ్యవస్థాపక అధ్యక్షులు. జంగపెల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్ వివిధపార్టీ రాజకీయ నాయకులు. మాచగిరి రామన్న, రంగు సత్యనారాయణ , గుర్రం లక్ష్మీమల్లు ,గడపకృష్ణమూర్తి, అనవేనా లక్ష్మీరాజాం, కుక్క చంద్రమొగిలి ,మల్లారపు అరుణ్, యువసేన నాయకులు ,కొత్తపల్లి సతీష్ జంగపెల్లి చిన్న శ్రీనివాస్, తిరుపతి , రవి అభి , శ్రవణ్ వెంకటేష్ లతో పాటు తదితరులు పాల్